# అద్దం తిరిగిన కథ

-విశ్వమోహిని

కంపెనీలో ఓ కొత్త శాల్తీ - ఎలిజిబుల్ బ్యాచలర్ - చేరిందని తెలియడంతో వెంటనే రంగంలోకి దిగాడు నారాయణరావు.

నారాయణ రావుకు నలభయ్ అయిదేళ్ళు వుంటాయి, కంపెనీ పుట్టుకతో పాటు సర్వీసు ప్రారంభించిన వాడు కావడంతో తోటివారంతా గౌరవం చూపుతూ వుంటారు. అతనికి ప్రథమ కళత్రం ఇద్దరు కూతుళ్ళను ఇచ్చి పరమపదించడంతో సరోజినిని రెండవ పెళ్ళి చేసుకున్నాడు, సరోజిని అందంగా ఉంటుంది.

వయసు ముప్ఫయ్ లోపే అయినా, సవతికూతుళ్ళు - పద్దెనిమిదేళ్ళ రజనినీ పన్నెండేళ్ళ మంజరినీ స్వంత కూతుళ్ళలా చూసుకుంటుంది. రజని అందంగా వుంటుంది. కాలేజీలో చదువుతోంది. మంజరిది కాన్వెంటు చదువు. నారాయణరావు చెల్లెలు ప్రభకు ఇరవై ఏళ్ళుంటాయి టెన్తు పాసయింది. ఆ పిల్లకు అందచందాలు వున్నా కట్నం సొమ్ములు లేని కారణంగా ఇంకా పెళ్ళి కాలేదు చెల్లెల్ని తీసుకొచ్చి తనదగ్గర వుంచుకున్నాడు. నారాయణరావు కొంత కాలంగా వయసులో పెద్దగా తేడా లేని కారణంగా సరోజిని, ప్రభ, రజని స్నేహితురాళ్ళలా మసలుకునే వాళ్ళు.

కోరిన కట్నాలు ఇచ్చి ఆడపిల్లలకు వరుల్ని కొనే స్తోమత లేదు నారాయణరావుకు ఆడపిల్లల అందాన్ని వలచి ఏ యువకుడైనా కట్నం తీసుకోకుండా పెళ్ళాడుతాడేమో నన్న ఆశ వుంది అతనికి అందుకే తమ కంపెనీలో క్రొత్తగా ఎవరైనా చేరితే అతని పూర్వాపరాలను ఆరాదీసేవాడు. అతగాడు ఎలిజిబుల్ బాచిలర్ అని తెలిస్తే చాలు అతనితో పరిచయాన్ని పెంచుకుని ఇంటికి ఆహ్వానించడమూ స్నేహాన్ని బలపరచుకోవడమూ చేస్తూండే వాడు ఆ యువకుడు ప్రభ, రజనీలలో ఒకర్ని ప్రేమించకపోతాడా అని ఆశించేవాడు.

అంతకుముందు ఆవిధంగా రెండు మూడు వివాహాలు జరిగాయి ఆకాలనీలో

సరోజినికిమాత్రం అది నచ్చేదికాదు' అయినా భర్తకు ఎదురాడలేక వూరుకున్న

ది. అలా ఒకరిద్దరితో పరిచయాన్ని పెంచుకుని వారిని బాగా మేపాడు నారాయణరావు లోగడ. తీరా ఒకరోజున పెద్దలు చూసిన పిల్లల్ని చేసుకుని చక్కా పోయారు వాళ్ళు, నారాయణరావు ఆశలు నాశనం చేస్తూ. ఒకటి, రెండు కేసుల్లో మోసపోయినా అతనికి బుద్ధి రాలేదు. ఎలిజిబుల్ బాచ్‌లర్స్ కోసం గాలిస్తూనే వున్నాడు.

అట్టి సందర్భంలోనే గోపాలకృష్ణ అనే యువకుడు ఆ కంపెనీలో క్రొత్తగా చేరాడని తెలియడంతో నూతనోత్సాహాన్ని పుంజుకున్నాడు నారాయణరావు. పెళ్ళీడుకొచ్చిన ఆడపిల్లల తండ్రులు ఇంకా వున్నారు కాలనీలో. ఆలస్యం చేస్తే వాళ్ళు తనతో పోటీ పడతారేమోనన్న భయంతో తక్షణమే కార్యరంగంలోకి దిగాడు. గోపాలకృష్ణ తన ప్రాంతపువాడే కాక, తమకులస్థుడేనని తెలియడంతో మరింత వుత్సాహం కలిగింది. తన ప్రయత్నాలు లాభించినట్లయితే రెండు లాభాలు వున్నాయి. మొదటిది– ప్రేమవివాహమైతే కట్నం బెడద వుండదు. రెండవది–సునాయాసంగా వుద్యోగస్తుడయిన వరుడు లభిస్తాడు.

గోపాలకృష్ణకు పాతికేళ్ళుంటాయి. చూపులకు బాగా వుంటాడు. దాదాపు వెయ్యిరూపాయల జీతం. అదృష్టవశాత్తూ అతను నారాయణరావు డివిజన్‌లోనే పనిచేస్తూండటం వారి స్నేహానికి మరింత దోహదం చేసింది. తరచు అతన్ని తన ఇంటికి ఆహ్వానించేవాడు నారాయణరావు. అతన్ని మొహమాటపెట్టి, బలవంతం చేసి సెలవురోజుల్లో అతన్ని భోజనానికి పిలిచేవాడు.

రుచీపచీ లేని మెస్ భోజనం ఒక్కపూట తప్పినా పండుగేననిపించే బాచ్‌లర్స్‌కు నారాయణరావువంటివారి ఆహ్వానాలను తిరస్కరించడం కష్టమే!

ప్రథమంలో గోపాలకృష్ణ మొహమాటపడేవాడు, తరచు నారాయణరావు ఆతిథ్యాన్ని అందుకోవాలంటే. కానీ "మన కులమూ, గోత్రమూ ఒకటే. అంటే మన పూర్వీకులు కామన్ అన్నమాట! మా ఇంట్లో చేయి కడుగుతున్నందుకు నువ్వేమీ బాధ పడనవసరం లేదు.

### బ్యాటరీ చీమలు!

బ్యాటరీలు రేడియో, టి.వి, లైట్లకే పరిమితం కాదు– ఇకముందు మరణించిన చీమలకు కోతులకు కూడా ప్రయోగించి మరల వాటిని బ్రతికించవచ్చునని స్వీడన్‌లో పుట్టి ఆస్ట్రేలియా పౌరసత్వం స్వీకరించిన "ప్రొఫెసర్ డగుల్" అనే శాస్త్రవేత్త ఇటీవల నిరూపించాడు. చిన్న సైజు బ్యాటరీతో నడిచే దయ్యపు చీమలు, కోతులు, గొంగళి పురుగులను తయారుచేసి విక్రయించగా వచ్చే సంపాదన "ప్రొఫెసర్ వృత్తికంటే ఎక్కువగా వుండటంతో ఆ పదవికి రాజీనామా చేసి ఈ వ్యాపారంలోనే లక్షలు సంపాదిస్తున్నాడట!

"మనమూ, మనమూ ఒకటే" అంటూ నారాయణరావు బలవంత పెట్టడంతో తప్పించుకోవడానికి వీల్లేకపోయేది. క్రమంగా అది అలవాటుగా మారిపోయింది. అది ఎంత సాధారణ విషయంగా మారిపోయిందంటే-ఆదివారాలు కంపెనీకి సెలవు కావడం ఎంతటి సామాన్యమో, గోపాలకృష్ణ సెలవు దినాలలో నారాయణరావు ఇంట్లో ఆతిథ్యాన్ని స్వీకరించడం అంతటి సామాన్యంగానూ తయారయింది. అసలు అతను ఆ కుటుంబంలో ఒకడుగా కలిసిపోయాడన్నా పొరపాటు లేదేమో!

నారాయణరావుకు కావలసిందీ అదే. గోపాలకృష్ణను ఆకర్షించుకోవలసిందిగా అటు చెల్లెలికీ, ఇటు కూతురికీ పరోక్షంగా సూచించాడు. కాని ఆ విషయం భార్య సరోజినికి సుతరామూ ఇష్టంలేదు. ఆడపిల్లల్ని అటువంటి "మ్యాడ్ రేస్"కి గురిచేసి వాళ్ళ వ్యక్తిత్వాన్ని తేలిక పరచడం ఆమెకిష్టం లేకపోయింది. ఒక వ్యక్తిపైన ఇష్టాయిష్టాలుగాని ప్రేమాభిమానాలుగాని సహజంగా ఏర్పడాలనీ స్త్రీ పురుషుల పరస్పరాకర్షణ నాచురల్ ప్రాసెస్ అనీ, బలవంతంగా ఆకర్షించుకోవాలని చూడడం కృత్రిమంగానూ, ఎబ్బెట్టుగాను వుంటుందనీ ఆవిడ ఉద్దేశ్యం. కాని ఆ విషయంలో మాత్రం భార్య వూహలకు ప్రాముఖ్యత ఇవ్వదలచుకోలేదు నారాయణరావు. ప్రభ, రజనీలకు సుతం ఆ పద్ధతి అలవాటయిపోవడంతో వింతగా అనిపించలేదు.

సెలవు రోజులు వచ్చాయంటే నారాయణరావు కుటుంబం గోపాలకృష్ణతో పరిసర ప్రాంతాలకు పిక్నిక్కి వెళుతూండేది, ఒక్కోసారి అతనితో ఆడవాళ్ళు మాత్రమే వెళుతూండేవారు ఎక్కడికీ వెళ్ళని రోజున ఇంట్లో కారమ్సో, కార్డ్సో ఆడుతూ గడిపేవాళ్ళు.

గోపాలకృష్ణకు ఆ కుటుంబంతో సాన్నిహిత్యం పెరగడం చూసి అతను ప్రభ, రజనీలలో ఒకరిని చేసుకోవడం గ్యారంటీ అనుకున్నారంతా. అయితే ఆ ఇద్దరిలో ఎవరిని చేసుకుంటాడు అన్నదే ప్రశ్నార్థకంగా వుండిపోయింది. కొందరు పెద్దలు పరోక్షంగానూ, సూచన ప్రాయంగానూ అతని ఛాయిస్ ఏమిటో తెలుసుకోవడానికి ప్రయత్నించారు. అది తేలిపోయినట్లయితే కల్యాణ ఘడియలను నిర్ణయించవచ్చునని వారి తలంపు. అయితే ఆ విషయంలో మాత్రం గోపాలకృష్ణ ఎటూ తేలలేదు. అతను ఆడపిల్లలిద్దరితోనూ సమానంగానే ప్రవర్తిస్తూండడంతో ఆ విధంగానూ తేల్చుకోవడానికి అవకాశం లేకపోయింది. పోనీ వారితో రహస్యంగా ప్రేమ కలాపాలు ఏమైనా సాగించాడేమో ఆ విధంగానయినా క్లూ దొరుకుతుందేమోననుకుంటే ఆ విషయం ఆడపిల్లల్ని ఎలా అడగాలో తెలియలేదు. నారాయణరావుకు, భార్యను ప్రయత్నించమంటే నవ్వేసి వూరుకునేదామె.

గోపాలకృష్ణ ఆ కాలనీకి వచ్చి

ఏడాది పూర్తయింది. నారాయణరావు కుటుంబంలో ఒకడుగా కలిసిపోయాడు. ఈ లోపునే అతను మరో వూళ్ళో ఓ పెద్ద వుద్యోగానికి ఇంటర్‌వ్యూకి కూడా వెళ్ళివచ్చాడు.

ఏడాదయినా గోపాలకృష్ణ బాబుని ఏమిటో ఎవరికీ అవగాహన కాలేదు. కొందరు తిన్నగా అతన్నే అడిగేశారు. నవ్వి వూరుకున్నాడే తప్ప ప్రభ, రజనీలలో తన ప్రిఫరెన్సు ఏమిటో చెప్పనే లేదు.

నారాయణరావు కుటుంబంతో సాన్నిహిత్యమూ తగ్గలేదు. అదొక జటిలమయిన ప్రశ్నగావుండిపోయింది, పెళ్ళిళ్ళ పేరయ్యలకు. అటు ఆడపిల్లలకూ విసుగెత్తుతోంది.

ఆ సస్పెన్సును అలా పొడిగించడం ఇష్టంలేకపోయింది నారాయణరావుకు. ఈలోపున క్రొత్త వుద్యోగానికి సెలెక్టు అయితే తన అభిప్రాయం తెలుపకుండానే వెళ్ళిపోతాడేమోనన్న భయంకూడా పట్టుకుంది అతనికి.

అందుకే ఆవిషయం తానేనడపాలని గోపాలకృష్ణను సూటిగా అడిగేయాలని నిశ్చయించుకున్నాడు. ఆదివారంవస్తోందనగా రెండురోజులు ముందే చెప్పాడు. నారాయణరావు, ఆరోజు పెళ్ళి విషయం కదపబోతున్నాడు. కనుక, ప్రత్యేక విందును ఏర్పాటు చేయమని కొందరు

### రీగన్ కోసం ప్రత్యేక కేక్

అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్, ఆయన సతీమణి నాన్సీ రీగన్ కోసం ప్రత్యేకంగా మాస్కో-కోపరేటివ్ స్లొస్త్యాన సంస్థ ఒక అద్భుతమయిన కేక్‌ను తయారుచేసింది. మాస్కోలోని నుకొవో-2 విమానాశ్రయంలో అమెరికా అధ్యక్షుని ప్రత్యేక విమానం దిగడానికి రెండుగంటల ముందు ఈ కేక్‌ను సిద్ధం చేయడం జరిగింది. ఈ కేక్ 75 సెంటీమీటర్ల ఎత్తు 40 కిలోల బరువు వుంది. దీని వ్యాసార్థం అరమీటర్. దీనిని తయారు చేయడానికి ఆరుగురికి రెండు రోజులు పట్టింది. టాట్స్- నెర్గియేవా లావ్రా వద్ద, ఒక పవిత్రమైన నీటి చెలమపైన ఒక చిన్న చర్చి నమూనా, ఘుమఘుమలాడే, నోరూరించే కేక్‌మీద అందంగా మంచులా తెల్లగా మెరిసిపోతూంది. రష్యాలో త్వరలో జరుగనున్న క్రైస్తవ మత 1000 వ వార్షికోత్సవాన్ని యిది జ్ఞాపకం చేస్తుంది. శాంతి, ఇరుగుపొరుగు సత్సంబంధాలు, పరస్పర సహకార ప్రాప్తి స్థానాల పవిత్రతలను పరిరక్షించడానికి ఇదొక చిహ్న ప్రాయమైన విజ్ఞప్తి.

పెద్దల్నికూడా ఆహ్వానించాడు ఆనాటి విందుకు.

## 2

భళ్ళున ఆదివారమయింది.

కళ్ళువిప్పుతూనే జాగ్రత్తగా ఏడు కొండలవాడి ఫోటోనుచూసి, సుప్రభాతాలలోని మొదటిమూడుపదాలూ మనసులోనే చదువుకుని భక్తిగా చేతులు జోడించాడు నారాయణరావు. భార్య ముఖం చూద్దామని ప్రక్కకుతిరిగితేమంచం ఖాళీగావుంది. అద్దంలో తనముఖమే చూసుకుని గదిలోనుండి బయటపడ్డాడు.

పిల్లలింకాపడుకునే వున్నారు. ఆరోజు విందుకు సన్నాహాలు ఇప్పటినుంచీ పిల్లలు కూడా ఎండెక్కేంతవరకు పడుకుని వుంటే సరోజినిఒక్కతీ ఎప్పటికి చేస్తుంది! చెల్లెల్ని, కు తుర్నిలేపి బాతురూంకి వెళ్ళాడు నారాయణరావు.

రోజూ ముఖం కడుక్కుని వచ్చే సరికి కాఫీ రెడీగావుండేది. ఓకేళ ఎంతకూ కాఫీరాకపోయేసరికి వంటింట్లోకి వెళ్ళాడు నారాయణరావు.

కాఫీ పెట్టిన సూచనలేవీ కనిపించ లేదు. అంట్లుతోముతున్న చెల్లెల్ని చూసి "మీ వదినెక్కడ? కాఫీ ఇంకా కాలేదా?" అని అడిగాడు.

"లేదన్నయ్యా వదిన ప్రక్కింటికి వెళ్ళినట్టుంది" అని జవాబిచ్చింది. ప్రభ

"కాఫీ అయినా పెట్టకుండా ప్రొద్దుటే పెత్తనాలేమిటి?" అంటూ విసుక్కున్నాడు నారాయణరావు కడుపు కాఫీయో అని గోలచేస్తూంటే

అంతలోనే పిన్ని ప్రక్కింట్లో లేదు ప్రభక్కా! అంటూ వచ్చింది. రజని ప్రవీణ పిల్లలిద్దరూ అక్కా అని పిలవడం అలవాటు

ప్రొద్దుటే ఏ వూర్లో తిరుగుతోంది? అంటూ ఈ సారి గట్టిగానే విసుక్కున్నాడు నారాయణరావు.

మంజరిని లేపి పిన్ని ఎక్కడుందో పిలుచుకురమ్మంది. రజని

చెల్లెలిని కాఫీ పెట్టమని చెప్పి అప్పుడే వచ్చిన న్యూస్ పేపర్ తిరగేస్తూ కూర్చున్నాడు నారాయణరావు.

తిరిగి వచ్చిన మంజరి పిన్ని ఎక్కడాలేదు, అన్న వార్త మోసుకు వచ్చేసరికి మొదట ఆశ్చర్యపోయాడు. నారాయణరావు ఆ తరువాత ఆలజడి చెందాడు ఎందుకో కంగారు పుట్టిందతనికి సరోజిని ఏమయింది! అన్న ప్రశ్న బుర్రలో గిరికీలు తిరిగింది.

అంతలో-

నాన్న ఈ వుత్తరం టేబుల్ మీదుంది. అంటూ మంజరి ఏదో ఉత్తరం పట్టు కొచ్చి ఇచ్చేంతవరకు ఎటువంటి అనుమానం కలగలేదతనికి

అది సరోజిని రాసి పెట్టిన ఉత్తరం ఆత్రంగా చదివాడు దాన్ని-

శ్రీ వారికి నమస్సులు—

ఇటువంటి వుత్తరం రాయవలసి వస్తుందని నేను ఎప్పుడూ వూహించ

లేదు. అసలు ఇలా జరుగుతుందని కల లో నయినా అనుకోలేదు.

గోపాలకృష్ణతో వెళ్ళిపోతున్నాను నేను ....ఏం చెయ్యను! నేనంటే పడిచస్తున్నా డతను నేను కాదంటే ఆత్మహత్య కుసిద్ధపడుతున్నాడు మరి!

ప్రశ్న రజనీలలో ఒకరిని అతనికంట గట్టాలని మీరతన్ని చేరదీసారు. కాని విధి విన్యాసాలు చిత్రమైనవి.... నన్ను ప్రేమిస్తున్నాడు గోపాలకృష్ణ! నాకు తెలియకుండానే అతని ఆకర్షణలో పడ్డాను నేను. ఎందుకిలా జరిగిందంటే చెప్పలేను. ఎదుటి వ్యక్తిలో ఏంచూసి ప్రేమించావని అడిగితే కారణం చెప్ప టం ఎవరికీ సాధ్యం కాదేమో! స్త్రీ పురు షులు ఎప్పుడు ఎలా ఆకర్షితులవుతారో వూహించడం కష్టం, అదే ప్రకృతి గొప్పతనం కావచ్చు!

తెల్లవారితే మీ అభిప్రాయాలను గోపాలకృష్ణపైన రుద్దబోతున్నారు మీరు అందుకే తెల్లవారితే మేము ఇక్కడనుండి మకాం ఎత్తివేస్తున్నాము.

అతి కష్టం మీద, ఎంతో మనో సంఘర్షణ తరువాత ఇటువంటి నిర్ణ యాన్ని తీసుకోవడం జరిగింది నేను. ఇలా జరుగుతుందని ముందే వూహించి వుంటే అసలు గోపాలకృష్ణను గుమ్మం ఎక్కనిచ్చేదాన్ని కాదేమో!

అయినా ఇందులో ఎవరినీ తప్పు పట్టవలసింది లేదు. మిమ్మల్ని మీరే నిందించుకోవాలి! ఇందుకు పూర్తిబాధ్యత మీదే!! ఆడపిల్లంటే కేవలం ఆట వస్తు వుగా భావించి కనిపించిన బ్రహ్మచారి కల్లా కట్టబెట్టాలనుకునే మీ పెద్దలదే తప్పంతా!!

ఆడపిల్లకూ మనసంటూ వుంటుం దనీ వాళ్ళకూ ఇష్టాయిష్టాలు వుంటా యనీ గ్రహించి ఇప్పటికయినా మీ పొరపాటును గుర్తించినట్టయితే- ఇటు వంటి అనర్థాలకు తావుండదనుకోను. ఐ రియల్లీ పిటీ యూ ...

నన్ను క్షమిస్తారు కదూ!

ఇట్లు సరోజిని

★

మహానటుని జ్ఞాపకాలు

శ్రావణమాసం శవగలకూ
కడుపునొప్పి బాధలకూ
డాక్టరుగారి మందులకు రాంరాంరాం

ఇది ఒకప్పటి ప్రఖ్యాత సురభిరంగ స్థలం. సినీహాస్యనటుడు కీ॥ శే॥ కొత్త పల్లి లక్ష్మయ్యగారు క్షయవ్యాధితో మంచంమీద వుండి మృత్యువుతో పోరాడుతూ కూడా డాక్టరుగారితో హాస్యమాడుతూ పాడినపాట. దానికా డాక్టరుగారు మీరు రాకపోయినా నేనే వస్తానండి అంటూ మృత్యువుకు దగ్గరౌతున్న లక్ష్మయ్యగారి రోజులు లెక్కపెడుతూ, కళ్ళనీళ్ళతో అనే వారట.

హాస్యంతో ఇతరులను నవ్వించే మహానటుల జీవితాల వెనుక వుండే విషాదానికిది ఒక ఉదాహరణ.